సీరియల్:

# చెయ్యని నేరం - వెయ్యని శిక్ష

(గత సంచిక తరువాయి)

సూర్యోదయ మవుతోంది. తెల్లటి కాంతులు మెల్లిగా భూమిమీదికి పాకుతుంటూ వస్తున్నాయి. కాంతారావు బద్ధకంగా నిద్ర లేచాడు. కళ్ళువిప్పి తేరిపార చూశాడు. సూర్యకిరణాలు తీక్షణంగా అతని కళ్ళల్లో గుచ్చుకున్నాయి. కళ్ళు గట్టిగా మూసేసు కున్నాడు, నిద్ర మంచం మీదనుంచి లేవ టానికి ప్రయత్నం చేస్తున్నాడు. తాను పడుకున్న మంచంకోటికి కట్టేసిన దూడ పలుపును పాలేరు విప్పుతున్నాడు. సగం విరిగిపోయినగోడమీద నిలబడి కోడిపుంజు కొక్కొరకో అని గట్టిగా అరుస్తోంది. అతని ఒళ్లువిరుచుకు నులక మంచం పెట పెట మంటోంది. గుమ్మంలో పేడకళ్లు చల్లి వెళ్లిపోయింది. ముగ్గు గొట్టాం తీసుకురాంగానే, ఏం కనిపించడంలా మెల్లిగా చల్లలేకపోయినావు అని కసురు కున్నాడు. ఆ పనిచేసేవానిమీద. కిలకిల నవ్వుకుంటూ ముగ్గువేసేసి లేచి చక్కా పోయింది.

"ఇంకా ఎంతసేపు నిద్ర!... పొద్దెక్కి శవం అయినట్లుందే!..." నవ్వుతూనే ముక్కోటి వచ్చాడు

"రాత్రి నిద్రపట్టలేదు మావయ్యా! ఇప్పుడిప్పుడే కళ్లు మూతపడ్డాయి. ఓమూల లేవబోతునే వున్నాను. అప్పుడే పనిచెసేది రానే వచ్చింది...." కాంతారావు పక్కా చుట్టేశాడు.

"రాత్రంతా బాగా ఆలోచించినట్టున్నావులే!...."

"ఎంత ఆలోచించినా అరవైబస్తాలమాట తేలటంలేదు...."

"ఇంకా తేలేదేమిటి! గోవిందార్పణం అనుకోవటమూను ముందుకు అడుగు వెయ్యటమూను... అదుగో అమ్మాయి కాఫీ తెస్తున్నట్టుంది, లే! ముందర మొహం కడుక్కురా తర్వాత మాట్లాడదాం...." ముక్కోటి పొడుండబ్బీ మీద చిటికెలు వేస్తున్నాడు.

"దండం అండి...."

"ఎవరా పిల్ల.... పెద్దబ్బాయి కొడుకువేంటి!..."

"చిత్తం!..."

"మీ నాన్నకు ఒళ్లూపై తెలియటం లేదుటగా! అసలు ఎవరితో పోట్లాటకు దిగుతున్నాడో తెలుసుకున్నాడా అసలు!...."

"అదేమిటి బాబు అట్లా అంటారెందుకు! మా అయ్య ఎప్పుడూ మీమాటేగా చెపుతూ వుంట ఇంటికాడ...."

రచన:

శ్రీ ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

"నాకు తెలుసులేవోయ్ ఈవేషాలన్నీ! ఆ! ఏమిటి నువ్వొచ్చావు పొద్దున్నే!..."

'పొద్దున్నే అవసరముండే వచ్చానండి, మా గోవిందు రాత్రి ఇంటికి పంపిస్తుం డాడు కాస్తపైకం అవసరం వచ్చింది'...

'అవునురా అవును, రాసుకు పోసు కుని కూర్చున్నాగాదు. మీకు మీరు ఇవ్వ టానికి. లోపమూనికి అందుకోవే, పెద్ద మనిషి వచ్చాడు వాకిట్లోకి...'

"ఏమిటి అయ్యగారు అట్లా అంటారు. ఊరికే ఇప్పమంటున్నామా ఏమిటి! గాజువు గాజు తెచ్చా, ఇది తాకట్టు పెట్టు కుని ఓ ఇరవైరూపాయలు ఇటు పడె య్యండి!..."

"అబ్బో! ఎట్లాగయితే తెచ్చావులే బంగారపుగాజు... ఇది అమ్మితే ఎంతో స్తుందో తెలుసా!..."

'అమ్మటానికి కాదండీ నేతెచ్చింది!..'

"అది తెలుసులేవోయ్!... అయినా నీతో ఎందుకుగాని, వాదన పదిహేను రూపాయలు పట్టుకుపో, మళ్ళీ వారం తిరక్క మునుపే నీ వస్తువు నువ్వు తీసుకు పోవాలి. లేకపోతే మాత్రం నీది నీకు దక్కదు...అయినా నువ్వుకాబట్టి ఇస్తున్నా! ఈ ఇత్తడి ముక్కకు ఇంత పొద్దున్నే డబ్బిచ్చేవెవరా నీకు ఈ ఊళ్లో..."

"ఊ!..."

"పంతులుగారు దండమండి..."

ఏమిటి పోచయ్యా నా దుంపతెంచేస్తు న్నావు... మధ్య నన్ను ఇరికించారు. ఇద్దరికీ చెప్పలేక సతమతమయి పోతున్నా ఆయనేమో దావావేస్తానంటూకూర్చున్నాడు. ఇవ్వాళ కాకపోతే రేపైనా డిక్రీ వస్తుం దేను, మళ్ళీ ఆ ఖర్చులన్నీ నీ నెత్తిన పడటమెందుకు. రాజీబేరం అన్న తర్వాత అరవై బస్తాలంటూ కూర్చుంటే ఎట్లాగు. ముప్పయి బస్తాలకు దబ్బిప్పిస్తాను. మిగ తావి వదులుకునేందుకు సిద్ధపడాల్సిందేనని ఖచ్చితంగా చెప్పేశా!... ఏమంటావు..."

"ఇంకా మీరు శెలవిచ్చిన తర్వాత నేను అనేదేముందంట!..."

"ఇంకా ఒక్క క్షణం ఇక్కడ వుండద్దు... తర్వాత ఈ ఏడు పంట ఆయన అధీనమె! తీరా ఆవేళకి వచ్చి అడ్డు తగిలితే మధ్య నామాటపోతుంది...'

మాటన్న తర్వాత తప్పతానేమిటి... ఇవదే డబ్బు పట్టుకొస్తా... మీరు కాగి తాలు సిద్ధం చేయ్యండి పంతులుగారు...."

నువ్వటు వెళ్లొచ్చేటప్పటికి ఇటు ఇవి సిద్ధం అనుకో..." కాంతారావు వస్తున్నట్టు న్నాడు కాఫీ పట్టుకురా అమ్మ..." "ఏం ఇంతసేపు చేశావు..."

"మావయ్యా! సరే అరవై బస్తాలు వదులుకుంటామే అనుకో, ఈ ఏడు పంట మన స్వాధీనం చేస్తాడని నమ్మకం ఏమిటంట!"

"ఆ మాత్రం కట్టుదిట్టం లేకపోతే నేను అసలు ఈ రాజీకి ఎందుకు ఒప్పుకుంటాను?

ఏ కళనున్నాడో ఒప్పుకున్నాడుగాని కోర్టుకు పోనీండి పోతే ఏం, మూడు కోర్టులు తిప్పి మూడు చెరువులు నీళ్ళు తాగిస్తా. అసలు ఈ పొలంలో ఎట్లా అడుగు పెడతాడో చూస్తాగా అంటూకూర్చున్నాడు వీడి తస్సదియ్యా! నావెదుటే ఇట్లా నిప్పులు పొక్కుతుంటే, ఇంకా నువ్వు వాడికళ్లకు కనిపిస్తే ఏమన్నా వుందా.!"

"మావయ్యా, ఏదో నువ్విక్కడున్నావు గాబట్టి సరిపోయిందిగాని. లేకపోతే వాడిమొహం చూసేవాడ్నా, కోరుకెక్కించి వాన్ని దుంప తెంపేశేవాణ్ణి! వాడుచేసిన దురాగతాలకు హద్దుందా ఎంత కొవ్వెక్కినట్లు మాట్లాడుతున్నాడనుకున్నావు. అయినా వాడు ఎదురుకుండా వుంటేనేనూ ఏదోఅనబుద్ధి పుడుతుంది ఎందుకుగాని ఆ రాతలేమిటో ఆ కోతలేమిటో నువ్వేచూసేసెయ్యి.... చప్పగా చల్లారిపోయిందే!..." కాంతారావు కాఫీ చప్పరిస్తూ అన్నాడు.

"ఎన్నిసార్లు చెప్పాలిమీకు కాఫీ వేడిది తీసుకు రమ్మని.... అడుగో వాడొస్తున్నట్లున్నాడు...."

'నే లోపలికి వెళతాన్లే మావయ్యా!...'

.... .... ....

"పోచయ్యా!... ఒక్కమాట.. మా వాడు ఒప్పుకోలేదు. ఏమైనాసరే కోర్టుకు ఎక్కాలిసిందే అంటూ కూర్చున్నాడు..."

"ఏమిటండీ.! ఇంతేనా మీ రాజీ బేరం....."

"అబ్బబ్బ! ఎంత తొందర పోచయ్య నీది.... అప్పుడే నేను చెప్పటం పూర్తి అయిందన్న మాట... నేను ఊరుకున్నాననుకున్నావా! నాలుగు కదిగి పెట్టా అప్పుడు కాని దార్లోకి రాల.. సరేఅని ఒప్పుకున్నాడు. అయితే ముప్పయి బస్తాలకే డబ్బు తీసుకున్నాను. మిగతా ముప్పయి బస్తాల బకాయి వదులకున్నాను అంటే తన గౌరవానికి భంగం వస్తుందట. అందువలన అరవై బస్తాలకు డబ్బు ముట్టినట్లు రాయమన్నాడు. ఇది నీకు మరీమంచిది. రాయటం ఏరాస్తే! ఇచ్చేదేమిటో అది మనం చేతిలో పెట్టడము, పైగా ఇంకోటి ఈ వ్యవహారం పైకి ఎవ్వరికీ తెలీకూడదు, ఎవరైనా అడుగుతే, బాకీ అప్పుడే రద్దుచేశాము అనాలి తెలిసిందా!...."

"నా కెందుకొచ్చిన గొడవండీ! మీరెట్లా చెప్పితే అట్లాగే దీనికోసమని డబ్బు సిద్ధంచేసి వుంచానండి!...."

'ఈ డబ్బు ఎక్కడిదో నాకు తెలుసులే పోచయ్యా! .."

'ఈ ఊళ్లో మీకు తెలియని సంగతులు ఎట్లా వుంటాయండి... ఇంకెక్కడ వేలు ముద్రి వెయ్యటం చెప్పండి.. ఏడువందల ఎనభై రూపాయలు లెక్కెట్టుకోండి...."

అవును లెక్కెట్టుకోవద్దూ నువ్వు తక్కువిస్తావని..."

"అదిగాదండీ!...."

"ధా ఊరుకో.... అవునుగాని.. మరినేను..."

ఇప్పుడు నన్ను వత్తిడేమి పెట్టకండి!... మీరుణం మేం ఉంచుకోం లెండి, అప్పుడే ఏమయిందని .. ఇంకా రామా పోమా!...

"ఇదిగో వాడి వేలుముద్రితో ఒక కాఫీ తీసుకువచ్చా నీదగ్గర వుంచుకో...."

'అవునుగాని వెళ్లి పోయాడా!..."

"ఇంతసేపా !"

పీడ విరగడయి పోయింది! ఈ సారి వచ్చి మీఇంట్లో మకాం వేసినందుకు ఒక పనన్నా అయింది! ఎప్పటి కప్పుడు రావటం పోవటమే తప్ప, చీమంతన్నా పనికూడా కాకపోయె. కాస్తకంట కనిపెట్టి వుండాలి. ఏసమయానికి ఏబుద్ధిపుడుతుందో మరి!...

"ఈఊళ్లో నాకు వ్యతిరేకంగా చేసి నిర్వహించుకోవటమంటే మాటలు కాదులే!...కాంతారావు ..ఒక్కమాట చెపుతాను" అందులో నీకు ఆశ్చర్యం వేసేది!.. నెవరో నీకు ఇంకా బాగా చెప్పేది!... ఇదుగో మూడువందల తొంభై తీసుకో!....

"ఏమిటి మావయ్యా ఇది!...."

"తీసుకో నువ్వు ముందర, చెపుతాగా! వాన్ని అదిరించి బెదిరించి పదిహేను బస్తాలకు డబ్బు తీసుకున్నా. మనకు పోయిందల్లా నలభై! అయిదు బస్తాలే! తెలిసిందా మరి"

'మావయ్యా నాకుముందర చెప్పలేదే!'.

తీరా వాడు ఒప్పుకోకపోతే! ఏమనేద చెప్పి, నాలుగు బస్తాలకు దబ్బిప్పించటం గొప్పా! నేను నీకు అది చేయిస్తాను ఇది చేయిస్తాను అంటూ అవీ ఇవీ చెప్పి, తీరా సమయం వచ్చేటప్పటికి తెల్లమొహం వెయ్యటం బాగుంటుందా!

'బలేవాడివిలే! నీబోటివాడు ఈ ఊళ్లో ఉండబట్టే ఈ నాలుగు కొంపలు ఈ మాత్రిమన్నా నిలిచి వున్నాయి. లేకపోతే ఈపాటికి ఎప్పుడో మూటా ముల్లె సర్దుకో వలసి వచ్చేది...' 'సమయానికి వచ్చావు. ఎట్లాగా నిన్నడగటం అ ఆలోచిస్తున్నా.. క్రిందటి సారి, నిన్నడిగే తీసుకు వెళ్లానే అని మధన పడుతున్నా చెప్పద్దూ...'

"మనలో మనకేమిటి అడుగుతే తప్పా! నేనిస్తేతప్పా!" అంత అవసరమైతే ఉంచుకోలే... అనుకోకుండా వచ్చిందిగదా కొంత సర్దుతావేమో అనుకున్నా! అంతకంటె ఏంలేదు...

"అదికాదు మావయ్యా!"

'అవన్నీ ఎందుకులే కావాలన్నావు ఉంచుకోరాదు. రేపు పంటరాదా! నువ్వెక్కడికి పోతావు, నేనెక్కడికి పోతాను...

'సరే ఇవ్వాళ సాయంత్రిమే బయలుదేరి వెళతాను...'

'ఒక్కరోజులో మించిపోయిందేముంది, రేపే అమ్మాయి పుట్టింరోజు..' అంటూ లోపల్నుంచి సన్నగా గొంతుక వినిపించింది.

"ఉండటానికేమిటిగాని, అర్జంటుగా వెళ్లాలసిన పనుంది అంతకంటె ఏంలేదు. ముందుగానే అమ్మాయికి శుభాకాంక్షలు తెలియ చేస్తున్నా! ఇవిగో ఈపదిహేను రూపాయలు తీసుకో అమ్మ! నీ ఇష్టం వచ్చిన చీరె కొనుక్కో..."

"ఎందుకు కాంతారావు ఊరుకో..."

"ఏమిటి మావయ్యా, పిల్ల పుటిన రోజు గదా అనిఇస్తే ఇదికూడా తప్పే!..."

"తప్పనికాదోయ్... ఆ! ఎందుకని...,

"సరేలే!... ఏదోనువ్వున్నావు అని ధైర్యంగావస్తున్నాను వెళుతున్నాను. మాపొలం మీకెప్పుడొస్తుందో ఏమో! ఈ తగాదాలు ఎప్పుడు పరిష్కారమవుతాయో!..."

"భూమున్నంత వరకు తగాదాలు తప్పవనుకో. ఏదో ఒకటి ఏదో ఒకటి తలెత్తుతూనే వుంటుంది. అందులో మన ప్రభుత్వంవారు భూసంబంధమైన శాసనాలు ఏవో ఒకటి చేస్తూనే వుంటారు. ఒకవర్గం వారికి లాభమవుతే, ఇంకోవర్గం వారికి నష్టం. ఈ సత్యసంఘర్షణ వుంటూనే వుంటుంది. అయినా ఇంకోళ్ల సంగతి మనకెందుకులే, మాటవరసకు చెప్పానుగాని......"

"అమ్మాయి పెళ్లి విషయం ఏమన్నా అనుకుంటున్నారా!" మహేశ్వరి మెల్లిగా అందుకుంది.

"ఆడవాళ్లకు ముందర పెళ్లిళ్లవిషయం కావాలి. ఎక్కడ ఆడపిల్లలున్నాసరే మీ అమ్మాయికి సంబంధాలు ఏమన్నా చూస్తున్నారా అని, మనం పల్లెటూర్లో వున్నాంగదా అని అందరూ అవే ఆలోచనలు చేసుకుంటూ కూర్చుంటారేమిటి!" ముక్కోటి. ముక్కుతో సగం, నోటితో సగం అన్నాడు.

ఇవ్వాళ కాకపోయినా, రేపయినా చెయ్యాలసిందేగా! ఆడపిల్లల పెళ్లిళ్లు చెయ్యటం, వాళ్లను అత్తారింటికి పంపటం తప్పుతుందా మరి..." చాలా పెద్దస్థాయిలో అనేశాడు కాంతారావు.

మా అమ్మాయికే సంబంధాలు చూస్తున్నాం. ఎక్కడా కుదరటంలేదు. అయినా ఆఘడియ రావద్దూమరి!...

కాంతారావు గృహోన్ముఖుడయాడు. తాను ఈసారి ఈఊరువచ్చి ఎంతో సాధించాననుకుంటున్నాడు. రేపే వస్తానని చెప్పాడు. అయిదు రోజులయింది. వెళ్లేటానికి వీలుపడలేదు. అక్కడ వాళ్లు ఎటా వుంటున్నారో ఏం తింటున్నారో! ఏం చేస్తున్నారో! పక్కింటి వాళ్ళు కూడా, మొన్నేదో అడుగుతే కటువుగా లేదని సమాధానం చెప్పారట. మన విషయం అంతా వాళ్లకు తెలిసే వుంటుంది. ఓ మూలవాకిట్లోకి వచ్చి పాలమనిషి పెద్ద పెద్ద కేకలు పెడుతుంటే నలుగురికీ తెలియక ఏమవుతుంది! ఎవరినీ ఏమన్న లోపం లేదు, అందరూ మంచివాళ్లే! మనమే సమయానికి ఇచ్చుకోలేక పోతున్నాం. ఇంటివాడు మహారొందర పెడుతున్నాడు. ముందర కొంతైనా ఇచ్చుకోపోతే, అతను ఆగడు, తీరా కోర్టుకు వెళ్లటమంటూ వస్తే చిక్కులో పడిపోతాము. బట్టలకొట్టువాడు చిందులు తొక్కుతున్నాడు. పదాదిపైన అయిపోయింది. మళ్ళీ బట్టలన్నీ చిరిగిపోయినాయి. అందరికీ కొత్తవి కొనాల్సిందే! పాత బాకీ చెల్లిస్తేగాని, మళ్ళీ ఇప్పుడు కొత్తగా అరువుపెట్టకపోతే చేసేది మాత్రం ఏముంది. రామయ్యగారి బాకీ అట్లాగే వుండిపోయింది, ఇంతవరకు ఆయన నోరుచేసుకుని అడగలేదు. అలాంటి పెద్దమనిషికి అడిగించుకోక మునుపే ఇస్తే ఎంత బాగుంటుంది! ఓ మూల పిల్లలకు జీతాలు కట్టాలి! ఇంకా ఆలస్యంచేస్తే పేర్లు కొట్టేసారు. ఇంతా చదువు చెప్పించింది వృధా అయిపోతుంది, ముందర ఏది ఎట్లావున్నా, వెళ్లంగానే జీతాలు కట్టాల్సిందే! మరి వాళ్ల పుస్తకాలు కొనాలి. ఇప్పుడు కొన్నవాటికి డబ్బివ్వనేలేదు. అబ్బ! ఎంత పాపం చేసుకున్నానో ఇవ్వాళ ఈ విధంగా అనుభవిస్తున్నా! మరిచేపోయినా. అసలు ఇంట్లో ఒక్క సామానులేదు. నేను వచ్చేనాడే బియ్యానికి అప్పుకని బయలుదేరారు. ముందర ముఖ్యంగా బియ్యం, పప్పు, ఉప్పు తెచ్చిపడెయ్యాలి. ఏ పని చేసినా, చెయ్యకపోయినా, నాలుగు వేళ్ళు లోపలికి పోతే గదా! అబ్బ! ఎంత ఘోరంగా వుంది పరిస్థితి! ఈ డబ్బుదేనికి సర్దేటట్టు! ఏది ఆపేటట్టు ఏదీ ఆపటానికి వీల్లేని పరిస్థితులో వడిపోయింది. నాకేమీ తోచటంలేదు, అహల్య చేతికి ఈ డబ్బు కాస్తా ఇచ్చేసా! ఎటా నిర్వహించుకుంటుందో ఏమో! నాకు చేత కాదు. కాంతారావు ఒక్కసారిగా తన ఇంటివైపుకు దృష్టిని మళ్లించి చూస్తున్నాడు, అందరూ వికటాటహాసం చేస్తున్నారు. నాన్నింకా రాలేదే! నాన్నెప్పుడు వస్తాడు అని పిల్లలు అడుగుతున్నారు. బాకీలవాళ్ళు ఇంటి చుటూ తిరిగిపోతున్నారు! నేను అక్కడకు వెళ్లంగానే నలుగురు చుట్టు ముట్టేస్తారు. ఊపిరి ఆడనియ్యరు, యిప్పుడేమిటి చెయ్యటం, నేను కనిపించకుండా వెళ్ళిపోతే! వెళ్ళి ఎక్కడ వుండటం! ఎవరు ఆహ్వానిస్తున్నారు! నేను యింటికి వెళ్లకపోతే వాళ్లగతేంకాను! యింకా మరీ అపరిదిష్టపాలయిపోము! ఎటూ పాలుపోవటం లేదే. అతను రకరకాలుగా ఆలోచించుకుంటూ యింటికి వచ్చేస్తున్నాడు. తిన్నారో వస్తున్నారో, ఏమి ఘోష పెడుతున్నారో! అడుగో నెయ్యివాడు ఇటే వస్తున్నాడు కాంతారావు ఒళ్ళు ఝుమన్నది. గుండె గుభేలు మన్నది. అతను, గబగబ ఇటువైపుకే వస్తున్నాడు, ఎట్లాగు తప్పించుకోవటం! ఊరి లోపలికి వస్తున్న కొద్దీ ప్రతివాడు ఎదురవుతూనే వున్నాడు. వీలుంటే తప్పించుకుంటున్నాడు. వీలుపడక ఎదురవుతే, యిప్పుడే ఊరునుంచి వస్తున్నా! సాయత్రం ఇంటికి రండి అని చల్లగాచెప్పి పంపిస్తున్నాడు. అబ్బో! ఇంతమందిని సాయంత్రం రమ్మన్నామే వీళ్లందరికీ ఎట్లాగా సమాధానం చెప్పటం అని మధనపడిపోతున్నాడు, ఆవేదన హెచ్చిపోతుంది, ఏమి ఆలోచించినా ఏమీ అర్థం కావటంలేదు. ఆలోచించినకొద్దీ మతిపోతోంది, నిబ్బరంగా అటూ ఇటూ చూసుకుంటూ తప్పించుకుని తిరిగే దొంగలాగ వచ్చీవచ్చీ ఇల్లుచేరాడు.

వీధి తలుపు వేసివుంది. కాంతారావు గుండె గుభేలుమంది పైనా క్రిందా చూశాడు, తాళంలేదు, తలుపుముందర ఓ చిన్న కాగితం మడతపెట్టి పడివుంది. ఒక్క అంగలో ఆ కాగితాన్ని తీసి విప్పాడు. తెల్లకాగితం ఎవరో పడేశారు.

(తరువాయి 24 వ పేజీలో)

## చెయ్యని నేరం-వెయ్యని శిక్ష

( 11 వ పేజీ తరువాయి )

తలుపు తట్టాడు. తలుపులు తెరువ బడ్డాయి. వంటింట్లో అహల్య చీరెను గుర్తుపట్టాడు. ఏవో చుయ్‌మనిపిస్తోంది ఇంట్లో. రెండడుగులు వేశాడు ముందుకు, గదిలోకి మెల్లిగా తొంగిచూచాడు. కళ్యాణి పుస్తకం పట్టుకుని కూర్చుంది. ప్రక్క వాకిటిలోంచి దొడ్లోకి వెళ్లాడు. స్నానాలగదిలో గాయత్రి మొహం కడుక్కుంటోంది. వంటింట్లో సంజీవి, భవానీ ఇద్దరూ కూర్చుని ఏవో కబుర్లు చెప్పుతున్నారు. ఏమీ అర్థం కావటంలేదు. మళ్ళీ తిరిగి సావిట్లోకి వచ్చి నిలబడ్డాడు. అటూ ఇటూ చూశాడు, ఓ మూలగా బియ్యపుబస్తా మూతి ముడుచుకుని కూర్చునివుంది. తన కళ్ళను తాను నమ్మలేక పోయాడు.

కళ్యాణి పుస్తకం చేత పుచ్చుకునే మెల్లిగా సావిట్లకి వచ్చింది. చప్పున ఉలిక్కిపడి నిలబడిపోయింది. ఒక్క క్షణం తండ్రిని చూసి అతను ఉలిక్కిపడ్డాడు.

"అమ్మా! నాన్నగారొచ్చారే ." అంటూ గాయత్రి ఒక కేక పెట్టింది. భవానీ, సంజీవి చేతుల్లో పళ్ళాలతోనే సావిట్లోకి వచ్చేశారు. అహల్య కూడా చప్పున చేతులు కడుక్కుని వచ్చి నిలబడింది. అందరూ సావిట్లోకి వచ్చి నిలబడిపోయారన్న మాటేగాని ఎవ్వరూ కూడా ఏమీ మాటాడటం లేదు. కాంతారావు అంతకంటె మూగవాడయి పోయాడు. అహల్య తలవంచేసుకుంది. భర్తను ఎదురుగా చూడలేకపోయింది. ఓరకంటితో ఒక్కసారి కళ్యాణి వంక మాత్రం చూసి చప్పున లోపలికి వెళ్ళి, చెంబుతో నీళ్లుతెచ్చి ఇచ్చింది.

గాయత్రి తుండుగుడ్డ అందిచ్చింది. భవానీ, టిఫిన్ ప్లేటు అందిచ్చింది. సంజీవి కళ్యాణి తండ్రివంక బెరుకుగా చూస్తూ నిలబడి పోయాడు,

ఎవ్వరూ ఏమిమాటాడరే అని తీవ్రంగా మథనపడుతున్నాడు. ఇంకో నిమిషం ఆగితే వాళ్లే మాట్లాడతార్లే అన్నట్లు క్షణం మౌనం వహించాడన్నమాటేగాని, తన ఆవేదనను, ఉద్వేగాన్ని ఆపుకోలేకపోతున్నాడు. కళ్లార్పకుండా నలుగురివంకా ఒక్కసారి చూశాడు. ఎవరి కళ్లల్లోంచికూడా తాను అనుకున్న సమాధానం రాలేదు. పెద్ద నిట్టూర్పు విడిచాడు. పూర్తిగా అలసిపోయినట్లు కనిపించాడు. అహల్య, మెల్లిగా కాఫీకప్పును అందిచ్చింది భర్తకు.

(సశేషం)

## ఆకాశవాణి

(21 వ పేజీ తరువాయి)

ప్రయోగించాలనే వీరి సత్సంకల్పం నిరాఘాటంగా నెరవేరుగాక.

నవంబరు 30 రాత్రి 8 గంటలకు శ్రీ ఇసుకపల్లి దక్షిణామూర్తి రచించిన బ్రతుకనేర్చిన వాళ్ళు అన్న నాటిక నాకు అర్థంకాలేదు. ఛాయాదేవి, రావూరి, భరద్వాజ మొదలగు ప్రభృతులు పాల్గొన్న ఈ నాటికలో ఏదో పదిమంది చెవిటివాళ్ళు కూర్చుని అరుచుకుంటూ మాట్లాడినట్లుంటే కాని ఒక నాటిక విన్నట్లులేదు. బోల్డు డబ్బు ఖర్చుచేసి ప్రసారంచేసే నాటికల ప్రయోగంపట్ల ఎందుకింత అలసత్వం వహిస్తారో అర్థంకాకుండా ఉంది.

డిసెంబరు 3 రాత్రి 9-15 కు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు రచించిన నాగరిక నాయిక తలాతోకాలేక ఈ రెంటి మధ్యా ఉండాల్సింది Mess అయిపోయి రైలుక్రిందపడ్డ అజ్ఞాతవ్యక్తి చరిత్రలాగుంది! అసలీవ్యక్తి రైలుదగ్గరకి ఎందుకు వచ్చాడు? వచ్చెటో దానిక్రింద ఎందుకు పడ్డాడు? పడెనయ్యో గుర్తుతెలీకండా ఎందుకిలా ఐపోయాడు, అనే ప్రశ్నలుకూడా అనవుసరమేకదా! అయినా పంచాయతీకి వప్పుకున్నాం కనుక ప్రస్తావన తప్పలేదు, వాణీబాల మాటలు వినపించాయి కనుక "లిడుస్టిక్కు" అంటే అర్థంతెలీకపోయినా (నాకు) నాటిక ఆసాంతం విన్నాం.

డిసెంబరు 4 మధ్యాహ్నం 3 గంటలగాయతు 4 గంటలవరకూ లోగడ ఒకమారు ప్రసారమైన మహారుద్రీయం నాటిక మరోమారు ప్రసారింప బడింది. రచన కన్న స్వామిగారు. నిర్వహణ బందావారు పాత్రధారులు తగుసమర్థులు.

—:O:—

## గ్రంథ సమీక్ష

( 20 వ పేజీ తరువాయి )

ఇనుప కటకటాలు చాలవు.
నేరానికి భంగపాటు శిక్ష.
అమాయిక ప్రజల చూపులు,
కుష్ఠించి శోషిల్లే స్త్రీలు, బాలికలు
నల్ల వ్యాపారానికి సరిహద్దులు.
న్యాయాన్ని, పరమ న్యాయ సూత్రాన్ని
ధర్మాన్ని, ధైర్యాన్ని, సత్యాన్ని
చెపుతున్న సంఘాన్ని నేను
కోపగిస్తున్నాను నేను"- అంటారు.

ఒక్కొకసారి యీ రచయిత ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించగలరు. ఏవో తీరని కోరికలు పెంచుకోగలరు:

తూరుపుతీరములో తోచిన తొలిరేకుల
సౌరును చూచిన సమయంములో నాలో
తీరనికోరికలెన్నో పొడసూపును

అంటారు, ఇంకా కొందరు ప్రఖ్యాత ఆంగ్లకవులు వ్రాసిన గేయాలు చదివి తెలుగులో వ్రాసిన గేయాలు వున్నాయి.

శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు వీరి కవితను పరిచయంచేస్తూ.

"ఆవేశ కవితకు అనుకరించారనవచ్చును లేదా అనువదించారనచ్చును. నగ్నసత్యాలను నరుల హృదయ సీమలలో నాటేరనవచ్చును హృదయం వికసిస్తేగాని యిట్టిధార లభింపదని చెప్పవచ్చును. ఆధునిక సమాజానికి ఆదర్శంగా వీరి భావావేశం ఫరుగు లిడుతూంది. వీరి లేఖిని మృదు మధుర భావాలని పరిస్తూంది. ఇంకా ప్రగతిలో ముందంజ వేస్తుందని ఆశిస్తున్నాం. అభ్యుదయానికి వీరికల్పనలో అంతుదొరకని పునాదులు" అన్నారు నిజం.